విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

## అమరావతి రైతుల దీక్షలు

**విశాలాంధ్ర-తుళ్లూరు :** మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అక్రమ అరె స్టును తీవ్రంగా ఖండిస్తున్నా మని రాజధాని రైతులు, రైతు కూలీలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తుళ్లూరు, ఉద్దండరాయునిపాలెం, మందడం, వెలగపూడి గ్రామాలలో అమరావతి రైతుల దీక్ష శిబిరంలో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ సామూహిక నిరాహార దీక్షలను చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల పరిధిలోని రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

15న 'చలో విజయవాడ'లో అగ్రిగోల్డ్ బాధితులు

# అధిక సంఖ్యలో పాల్గొనాలి

**విశాలాంధ్ర-కూచిపూడి :** విజయవాడలో ఈనెల 15వ తేదీన నిర్వహించే 'చలో విజయవాడ' కార్యక్రమానికి అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మొవ్వమండలం పెదపూడి, కూచిపూడి సెంటర్లోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావుతో ఆదివారం ఏజెంట్లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమం గురించి ఏజెంట్ల ద్వారా ఆరా తీశారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి నిర్వహించే భారీప్రదర్శన, అనంతరం జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావదీక్ష విజయవంతం చేయడానికి ప్రతి అగ్రిగోల్డ్ ఏజెంట్, బాధితులు సమిధలుగా మారాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో 32 లక్షల కుటుంబాల కష్టార్జితాన్ని కొల్లగొట్టిన అగ్రిగోల్డ్ గజదొంగల్ని శిక్షించాలని, సర్వం కోల్పోయి ఆర్థిక మానసిక ఒత్తిడితో రోజులు నెట్టుకొస్తున్న బాధితులు డిపాజిట్లు ఇప్పించాలనే ధ్యేయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి ఐకమత్యతతో అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలు నాలుగుసంవత్సరాలు గడిచినా కార్యరూపం దాల్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల చదువు కోసం, ఆడపిల్లల వివాహాలకోసం అధిక సంఖ్యలో మహిళలు అగ్రిగోల్డ్ యాజమాన్యం తీరుతో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పొదుపునకు దగ్గర మార్గంగా భావించిన నిరుపేద శ్రామిక ప్రజలు, చిరు వ్యాపారులకు ఉపయోగపడతాయని వీధి వ్యాపారులు, వృద్ధాప్యంలో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు నమ్మి దాచుకున్న సొమ్మును కొల్లగొట్టిన కటిక మోసగాళ్లుగా అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని అభివర్ణించారు. పేదల సంక్షేమం కోసం లక్షల కోట్లాది రూపాయలను బటన్ నొక్కి ఉచితంగా ఇస్తున్న ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందనలు పట్టించుకోకపోవడంతో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పోరాటాలు చేస్తోందని, దీనికి ప్రతి ఒక్కరు స్పందించి 15న నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో కస్టమర్లను ఏజెంట్లను మోసగించిన అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పోరాటాల ఫలితంగా అటాచ్ చేసిన సంఘటనను ప్రస్తావించారు. అలాగే అసోసియేషన్ చేసిన నిరంతర పోరాటాలతో రూ.906 కోట్లను 10.40 మందికి రెండు విడతలుగా ఇప్పించగలిగారని పేర్కొన్నారు. బాధితుల స్థితిగతులను పరిశీలించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పందించాలని వారు కోరారు.

### అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావదీక్షకు తరలిరావాలి : కృష్ణకళ

విజయవాడలో ఈనెల 15వ తేదీన జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ దీక్షకు ఏజెంట్లు, బాధితులు తరలిరావాలని కూచిపూడిలోని ఏజెంట్ మాటూరి కృష్ణకళ ఆదివారం పిలుపునిచ్చారు. ఆమె బాధితులకు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అందజేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ఉదయం 10 గంటలకు ప్రదర్శన ప్రారంభిస్తారని అనంతరం శంకరావదీక్ష కొనసాగుతుందని ఆమె తెలిపారు.

# జల్లెడ పట్టి మరీ లబ్ధిదారుల గుర్తింపు

**విశాలాంధ్ర-గూడూరు:** అర్హత కలిగిన ప్రతీ ఒక్కరినీ జల్లెడపట్టి మరీ గుర్తించి కులాలు, మతాలు వర్గాలు పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలను వారికి అందచేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. పెడన నియోజవర్గం గూడూరు మండలం కంకటావ సచివాలయ పరిధిలోని ఆర్విపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. తొలుత పామర్తి వీరమ్మ, మట్టా వీరాస్వామి, యార్లగడ్డ గంగాజలం, మోత్కూరి అంకినీడు, ఉయ్యూరు వెంకటేశ్వరరావు, మట్టా భువనేశ్వరి, కాగిత వెంకటేశ్వరరావు, జంపాన జమదగ్ని, కొనకళ్ళ మహిమ, యార్లగడ్డ వసంతం తదితరుల తదితరుల ఇళ్లకు మంత్రి జోగి రమేష్ సందర్శించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారందరికీ తెలియజేస్తూ, అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి ఎవరికైనా పథకాలు రాకుంటే అలాంటి వాటికి పరిష్కరించాలంటూ సచివాలయం ఉద్యోగులను మంత్రి జోగి రమేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ స్థానికులతో మాట్లాడుతూ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్ల ప్రజలు ఎంతో ఆదరణ చూపిస్తున్నారన్నారు. మా కోసం మా కంటే గొప్పగా ఇంతగా ఆలోచించే ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని పలువురు వృద్ధులు తనతో అనడం చూశామన్నారు. నేను ఉన్నాను.. నేను విన్నాను అనే మాటలు నిజం చేస్తూ హామీలు అమలు చేయడం వివిధ పథకాల లబ్ధిని పొందేందుకు ఎవరి వద్దకు వెళ్లలేదని, అర్హులను గుర్తించే క్రమంలో వాలంటీర్లు మా ఇంటికి వచ్చి పథకాలను వర్తింపజేస్తున్నారని ప్రజలే బహిరంగంగా సాక్ష్యమిస్తున్నారన్నారు ప్రభుత్వానికి జగనన్నకు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ ఇలాంటి ముఖ్యమంత్రి వచ్చే తరాలకు ఉండాలని వారు మనసారా కోరుకుంటున్నామని మంత్రి జోగి రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్విపల్లి గ్రామ సర్పంచ్ రాజులపాటి రేణుక జమదగ్ని, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, జడ్పీటీసి వేముల సురేష్ రంగబాబు,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, పెడన ఏఎంసీ చైర్ పర్సన్ చారుమతి రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పర్ణం పెదబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటేపల్లి రత్నారావు తహసిల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మోపర్రు-దోసపాడు రోడ్డు

**విశాలాంధ్ర-పెదపారుపూడి :** మండలంలోని మోపర్రు గ్రామం నుండి దోసపాడు రైల్వే గేట్ వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు అధ్వానంగా ఉందని, మరమ్మతులు చేయాలని మోపర్రు గ్రామస్తులు సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. వివరాల్లోకెళ్తే మోపర్రు గ్రామం నుండి దోసపాడు వరకు మూడున్నర కిలోమీటర్లు ఆర్‌అండ్‌బి రోడ్డు మార్గంలో ఒకటిన్నర కిలోమీటర్లు ఒక బిట్టుగా పక్క రోడ్డు గతంలో నిర్మించారని మిగిలిన రెండు కిలోమీటర్లు గుంతలు పడి వర్షం వస్తే ఆ గుంతలలో నీరు నిలిచి నడవలేని పరిస్థితిలు ఉన్నాయని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు మోపర్రు నుండి దోసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్ళవలసి ఉన్నందున గతంలో బస్సు సౌకర్యం ఉండేదని ప్రస్తుతం ఆటోలు కూడా నడపడం లేదని విద్యార్థులు సైకిల్ మీద పాఠశాలకు వెళ్ళవలసి వస్తున్నదని అన్నారు. ఈ విషయమై సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యార్థుల కోసమైనా పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోయినా, కనీసం గుంతలను పూడ్చాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

### ఫిన్వేస్కో కాపిటల్ కార్యాలయం ప్రారంభం

**విశాలాంధ్ర-గుడివాడ :** నా ఆత్మీయులచే నడపబడుతున్న ఫిన్వేస్కో కాపిటల్ ఇండియాలో తన కార్యాలయలను విస్తరించి ప్రజలకు సేవా చేస్తున్న దేశవ్యాప్తంగా మన్నలు పొందలని సినీహీరో విరాజ్ అశ్విన్ అన్నారు. ఆదివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని పేరుమళ్ళు కేశవరావు అసుపత్రి ఎదురుగా ఫిన్వేస్కో కాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్‌బిఎఫ్‌సి) నూతన కార్యాలయాన్ని సినీహీరో విరాజ్ అశ్విన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో డైరెక్టర్లు లింగమనేని రత్నాకర్, కెవిటి రమేష్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్ర, రాకేష్‌లతో కలసి సినీహీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ రిజ్వర్వ్ బ్యాంక్ నిభందనల ప్రకారం వ్యాపారుస్తులకు, ఆర్థిక సేవలను అందిచడం తమ లక్ష్యమన్నారు. పర్సనల్ రుణాలు అందించడ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి యుగంధర్, సీతారామ్, ఉప్పలపాటి శ్రీనివాస్, విజయభాస్కర్, పి.రమేష్, బాబాస్వామి పాల్గొన్నారు.

# జిల్లాలో హైటెన్షన్

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** స్కిల్‌స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో మచిలీపట్నంలో హైటెన్షన్ నడుమున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు బందరు ప్రజానీకం కూడా హై టెన్షన్‌లో ఉన్నారు. చంద్రబాబునాయుడు బెయిల్ విషయమై కోర్టులో వాదపవాదాలను జరుగుతున్న తరుణంలో బందర్‌తో పాటు జిల్లా మొత్తం హైటెన్షన్ మొదలైంది. ఆదివారం కూడా చంద్రబాబు నాయుడుకి తీర్పు అనుకూలంగా వస్తుందో రాదో అని తెలుగుదేశం పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో ఒక విధమైన ఉత్కంఠ ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు చంద్రబాబు నాయుడు బెయిల్ రాకపోవడంతో పోలీసులు 144 సెక్షన్ అమల్లోనికి తీసుకువచ్చారు. అలాగే కొంతమంది నాయకులను హౌస్ అరెస్టులతోటి నిర్బంధించారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలను కట్టుకొని నిరసన తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు కూడా నిరాహార దీక్ష చేపట్టారు.

### గుడివాడ నియోజవర్గంలో నిరసనలు

**విశాలాంధ్ర-గుడివాడ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన సందర్భంగా గుడివాడ నియోజకవర్గంలో 2వ రోజు ఆదివారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో నిరసనలు చేశారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని రావి స్వగృం వద్ద టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు అధ్యక్షుడు కోసరాజు బాపయ్యచౌదరి, కోడాలి రామరాజుల అధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా రావి మాట్లడతూ తమ నాయకుడిని వైసీపీ సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి బైయిల్‌పై ఉన్న నేరస్థుడు. అందుకే ప్రతి పక్షనాయకుడు చంద్రబాబును రాజకీయంగా ఏమి చేయాలేక తపుడు కేసులో ఇరికించేందుకు ఇలాంటి కేసులు నమోదు చేయించాడన్నారు. ప్రజలు జగన్ పాలను పరిశీలిస్తున్నారని త్వరలోనే జగన్‌మోహనరెడ్డి జైల్‌కు పంపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వెనిగండ్ల ఆధ్వర్యంలో....

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్రమంగా అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టి రాష్ట్రంలో శాంతి బద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్‌లో తన గృహం వద్ద రెండవ రోజు నిరసన దీక్షను చెప్పాట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీతిమంతుడు చంద్రబాబు అందుకే ఎంటివంటి బయం లేకుండ ఉన్నరని వీటికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు బుద్ధి చేబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### రిలే నిరాహార దీక్షలు

**విశాలాంధ్ర-గన్నవరం :** టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా గన్నవరం టిడిపి నాయకులు కార్యకర్తలు ఆదివారం బస్టాండ్ దగ్గర రిలే నిరాహారదీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరవు, అరుమల్ల కృష్ణారెడ్డి, జూపల్లి సురేష్, బూసే నాగప్రసాద్ జాస్తి శ్రీధర్, మండవ లక్ష్మీ, బూసే సరితా, మేడిపల్లి రామా పాల్గొన్నారు.

### సుధాకర్‌రావు మృతి కలచివేసింది : మండలి

**విశాలాంధ్ర-ఘంటసాల:** చంద్రబాబు అరెస్ట్‌తో గుండెపోటుకు గురైన సుధాకర్‌రావు మరణవార్త తీవ్రంగా కలిసి వేసిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని తాడేపల్లి చెందిన కొడాలి సుధాకర్‌రావు మృతదేహాన్ని ఆదివారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పార్టీ కండువా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున మండలి బుద్ధప్రసాద్ రూ.25 వేలు అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, మండల పార్టీ సెక్రటరీ పరిసే చలపతిరావు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఘంటసాల ఉప సర్పంచ్ అయినపూడి భానుప్రకాష్, తెదేపా నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, మాజీ సర్పంచ్ శివ నాగేశ్వరరావు, మాజీ డిసి చైర్మన్ సూరపనేని శివరాం ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ యార్లగడ్డ వీరభద్రరావు కొడాలి లక్ష్మణ రావు, మొవ్వ కోటేశ్వరరావు, దోనేపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలికి కీర్తి తెచ్చిన కళాకారులు, దర్శకులు

**విశాలాంధ్ర-తెనాలి :** ప్రజాసమస్యల పరిష్కారాన్ని చూపుతూ ప్రజా నాట్యమండలి ద్వారా నాటక, నాటిక కళారూపాల రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శింప జేసిన దర్శకులు తాతినేని ప్రకాశరావు, కె.ప్రత్యగాత్మ, నటులు లక్ష్మీపెరుమాళ్ళు, వెంపటి రాధాకృష్ణా, పర చూరి హనుమంతరావు, రామకోటి, నృత్య దర్శకులు వేణుగోపా ల్‌లను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజానాట్యమండలి వారిపై ఉందని ఆ నేపథ్యంలో వారికి నివాళులు అర్పించాలని వక్తలు పేర్కొన్నారు. అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరకళాకారుల సంస్మరణ సభలు మూడవ రోజు ఆదివారం కొనసాగింది. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దేవరపల్లి నీలాంబ్రం అధ్యక్షత వహించారు.

నటుడు, దర్శకుడు, నాటక విశ్లే షకుడు వంగా రంగారావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగం వినోదా నికి కాదు, విజ్ఞానానికని ప్రజలు ఎదుర్కొంటున్న కష్టనష్టాలతో కూడిన సమస్యలను కళారూపాలుగా రూపొందించి ప్రదర్శించిన కళాకారులు ఎందరో ఉన్నారని వారిని స్మరించుకోవడం మన విద్యుక్త ధర్మమని చెప్పారు. ప్రజల్లో నూతన చైతన్యాన్ని నింపి కమ్యూనిస్టు పార్టీకి, ప్రజానాట్యమండలికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని, వారు సూరపనేని లక్ష్మీపెరుమాళ్ళు, వెంపటి రాధాకృష్ణ, పరచూరి హనుమంతరావు, నృత్య దర్శకులు వేణుగోపాల్, రామకోటి, కోదూరు అచ్చయ్య, పురుషోత్తమ పాత్రుడు తదితరులు ఎందరో ఉన్నారని వారు జీవితాంతం కృషి చేశారని స్మృత్యాంజలి ఘటించారు. అధ్యక్షత వహించిన నీలాంబ్రం ప్రజాదర్శకులు తాతినేని ప్రసాదరావు, ప్రత్యగాత్మల గురించి మాట్లాడుతూ వారు కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తగా చేరి సోషలిస్టు భావాలను ప్రజల్లో చొప్పించేందుకు వాడవాడలా విస్తృత ప్రచారం చేశారని అన్నారు. ప్రత్యగాత్మ ప్రజాశక్తి పత్రికలో జర్నలిస్టుగా పనిచేశారని, యువజన సంఘాల ఆర్గనైజర్‌గా పార్టీ కార్యక్రమాలు గ్రామాలలో నిర్వహించారని, పార్టీ నిషేధ సమయంలో మద్రాసు చేరుకొని సినీ రంగంలో రచన, దర్శక శాఖల్లో పనిచేశారన్నారు. భార్యభర్తలు, కులగోత్రాలు లాంటి భారీ చిత్రాలకు దర్శకత్వం వహించి ఉత్తమ దర్శకులుగా వెలుగొందారని చెప్పారు.

సినీరంగంలో పనిచేస్తూనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారని వారికి నివాళులు అర్పించారు. తాతినేని ప్రకాశరావు కమ్యూనిస్టు పార్టీలో చేరి యువజనసంఘాలు, ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనేవారని, నిషేధకాలంలో మద్రాసు చేరి సినీరంగంలో పల్లెటూరు, చరణదాసిలాంటి చిత్రాలకు దర్శకత్వం వహించి మంచి పేరు తెచ్చుకున్నారని, అనేకమంది కళాకారులకు చేయూతనిచ్చారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేడు యువత కమ్యూనిస్టు పార్టీ, యువజన సంఘాలను బలోపేతం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నటి వాల్మీకి విజయలక్ష్మీ, బొల్లిముంత కృష్ణ, మాణిక్యాలరావు, దేవరపల్లి అభినవ్, విజయదుర్గ, శివకుమారి తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దళిత, శ్రామిక వర్గాల నాయకుల నిరాహార దీక్ష

**విశాలాంధ్ర-విజయవాడ :** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయడు అక్రమ అరెస్ట్, టీడీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల జులుంకు నిరసనగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ కార్యాలయం కేశినేని భవన్ వద్ద ఆదివారం బడుగు బలహీన, దళిత, శ్రామిక,వర్గాలకు చెందిన నాయకులు నిరాహార దీక్ష చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకట నారాయణ ప్రసాద్, సీనియర్ నాయకులు కోగంటి రామారావు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. నిరాహార దీక్షలో పాల్గొన్న వివిధ సామజిక వర్గ నేతలు షేక్ అమానుల్లా , గోగుల వెంకట రమణారావు యాదవ్, పెందుర్తి శ్రీనివాస్, మరుపిళ్ళ తిరుమలేష్, పరిశపోగు రాజేష్, నీలం వెంకట నారాయణ,సోలంకి రాజేంద్ర కుమార్ జైన్,వడ్డాది రమణ, పెద్ది ప్రపుల్ల చంద్ర, యంద్రాతి మాధవి, దొప్పల శివాజీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను తిప్పికొట్టాలి : డీబీఎఫ్

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** దళిత పల్లె వీరుల రక్షణ దళాలు ద్వారానే దళితులపై జరిగే దాడులను తిప్పి కొట్టా లని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. 77 యేళ్ల స్వాతంత్ర్యా నంతరం కూడా దళితులపై దాడులు తగ్గలేదని, దళిత రక్షణ చట్టాలు, ప్రత్యేక న్యాయస్థానాలు భాదితులకు న్యాయం చేయలేకపోతున్న నేటి తరుణంలో ప్రతి గ్రామంలో దళిత పల్లె వీరులు రక్షణ దళాలను ఏర్పాటు చేసుకొని తమపై జరిగే దాడులను తిప్పికొట్టాలన్నారు. స్థానిక అరండల్‌పేటలో ఉన్న రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల భవన్‌లో చుండూరు పల్లె వీరుడు కొమ్మిర్ల అనిల్ కుమార్ 32వ సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సంద ర్భంగా అనిల్‌కుమార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీబీఎఫ్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ దళితుల రక్షణ బాధ్యత దళితులే ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. 32 సంవత్స రాల క్రితం 8 మంది దళితులను దారుణంగా చంపిన చుండూరు హంతకులను శిక్షించకపోవడం దళితుల ఉని కికే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అంబేద్కర్ సిద్ధాంత పునాదితో దళిత బహుజన రాజకీయ్య ఉద్యమ నిర్మాణానికి దళిత బహుజన ఫ్రంట్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. డీబీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి భాగ్యారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు, పార్టీల రాజ్యాంగ వ్యతిరేక విధానాల మూలంగా దళిత బహుజన వర్గాల ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జాలాధి మోజెస్, దేవరపల్లి వీరయ్య, చుక్క సుశీలరావు, బుస్సా రత్నప్రసాద్, కొసనం రాము, భూపతి సునీల్ కుమార్, పొందుగల ప్రకాష్, ఐలా మాణిక్యరావు, సాతులూరి రామాంజయనేయులు, ఉన్నం సుధాకర్ రెడ్డి, రమణమ్మ, వద్దే మధుసూదనరావు, సంకురి రాజారావు, వేముల విజయ్, కోడిరెక్క కోటిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు వైద్య సేవలు అందించాలి

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆసుపత్రిలోని పోస్ట్ క్యాథ్ వార్డును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీ సమయంలో ఎంఎన్‌ఓలుగా పని చేస్తున్న ఇద్దరికి డ్రెస్ కోడ్ లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉన్న ఎంఎన్‌ఓలు ఇద్దరు డ్రెస్ కోడ్ లేకుండా ఉండటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. డ్యూటీలో ఉండాల్సిన మెడికల్ డాక్టర్ అందుబాటులో లేరని దుయ్యబట్టారు. ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం కోట్లు ఖర్చు పెడుతోందని, ఆ డబ్బుతో వార్డు నిర్వహణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. పేద రోగులకు అండగా ఉండాలని ప్రభుత్వం కోట్లాది రూపాయల బడ్జెట్‌ను కేటాయిస్తోందని చెప్పారు.

# బెజవాడలో ఉత్కంఠ

- ఏసీబీ కోర్టు వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు హడావుడి
- టీడీపీ శ్రేణుల నిరసనలు - అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు

**విశాలాంధ్ర-విజయవాడ (క్రైం):** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పు పై తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు కేసు తీర్పులో బెయిల్ వస్తుందా, లేక రిమాండ్‌కు తరలిస్తారా అనేదానిపై బెజవాడలో ఉత్కంఠ పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చంద్రబాబు తరుపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్థ లూథ్రా, సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. మధ్యాహ్నం నుండి తీర్పుకోసం ఆసక్తిగా ఎదురు చూశారు. ఏసీబీ కోర్టు ఎలాంటి నిర్ణయం వెలువరిస్తుందోనని ఆసక్తి నెలకొంది. అయితే సాయంత్రం 6 గంటల నుండి తీర్పు వెల్లువడింది. చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ జ్యూడిషయల్ కస్టడి ఇస్తూ తీర్పు వెల్లడించారు.

**టీడీపీ శ్రేణుల నిరసనలు :**

ఏసీబీ కోర్టు వద్ద టీడీపీ శ్రేణుల హడావుడి చేశారు. ఆంధ్రాహాస్పిటల్ సమీపంలో నిరసనలు చేశారు. చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కోర్టు ప్రాంగణంలో నుంచి సుమారు 3 కిలోమీటర్ల వరకు పోలీసులు తన అధీనంలోకి తీసుకున్నారు. అ ప్రాంతంలో ఎవరిని అనుమతించలేదు.

### భారీ పోలీసు బందోస్తు

చంద్రబాబు కేసులో తీర్పు వెలువరించే సమయానికి ఏసీబీ కోర్టు వద్ద విజయవాడ పోలీస్‌కమిషనర్ క్రాంతిరాణా టాటా, ఇన్‌ఛార్జి డీసీపీ రవీంద్రబాబు, డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు జిల్లాలోని సీఐలు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పోలీసులు బందోస్తు ఏర్పాటు చేశారు. కోర్టు పరిసర ప్రాంతాల్లో భారీగా పారా మిలిటరీ బలగాలను మోహరించారు. కోర్టు నుంచి 500 మీటర్ల మేర పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. కోర్టు ప్రాంగణంలోకి భద్రతా సిబ్బంది మినహా ఎవరినీ అనుమతించలేదు.

# విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

## పోలవరం కాల్వలో బాలుడి గల్లంతు

**విశాలాంధ్ర-విజయవాడ (క్రైం):** పోలవరం కాలువలో బాలుడు గల్లంతైన ఘటన ఆదివారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలం పి.నైనవరంకు చెందిన యం.విజయ్(17) తన తండ్రితో కలిసి ఆయుర్వేద గుళికలు విక్రయాలు చేస్తూ తన నాయనమ్మతో కలిసి నివాసముంటున్నాడు. ఆంజనేయస్వామి గుడి సమీపంలోని పొలవరం కాలువలో బట్టలు ఉతికేందుకు నాయనమ్మతో కలిసి వెళ్లాడు. అక్కడ ప్రమాదశాత్తు కాలు జారీ కాలువలో పడిపోయాడు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పొలవరంలో గాలింపులు చర్యలు చేపట్టారు. బాలుడు ఆచూకీ లభించలేదు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కార్మిక పక్షపాతి ‘భూపతి’

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్):** కార్మిక పక్షపాతి భూపతి గురుమూర్తి అని సీపీఐ నగర్ కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక వించిపేట వద్ద డివిజన్ పార్టీ కార్యదర్శి పగిడి కత్తుల రాము అధ్యక్షతన ఆదివారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు భూపతి గురుమూర్తి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ అనంతరం ఉద్యోగ, కార్మికుల మధ్య ఐక్యత కోసం, సమస్యల పరిష్కారం కోసం, గురుమూర్తి నిరంతరం కృషి చేశారని గుర్తచేశారు. ఐదు శతాబ్దాలు గడిచినా యూనియన్‌లో సుస్థిరస్థానాన్ని పొందారన్నారు. తన నివాస ప్రాంతంలో స్థానిక సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తూ, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి చివరి కంఠ తోడ్పడ్డారని, వీరి ఆశయాలను కొనసాగించేందుకు యువజన, మహిళ కార్యకర్తలందరూ తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పూతోట ప్రకాష్, మోహన్, తుపాకుల నాగేశ్వరరావు, జక్కి జేమ్స్, సీపీఐ(ఎంఎల్) నాయకులు వడ్డాది లక్ష్మణరావు, మీసాల ఏడుకొండలు, టీడీపీ నాయకులు సీరంశెట్టి నాగేంద్ర, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు, సాయికుమార్, సీపీఐ స్థానిక నాయకులు రాయన గురునాథం, రెల్లి సంక్షేమ సంఘం నాయకులు మీసాల సాంబశివరావు, గురుమూర్తి కుటుంబ సభ్యులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ఉరుసు మహోత్సవం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** విజయవాడ భవానీపురం స్వాతి థియేటర్ వద్ద ఉన్న హజరత్ సయ్యద్ అమీనుద్దీనసు బాబావారి 39వ ఉరుసు మహోత్సవం ప్రారంభమైంది. బాబావా దర్గా ప్రాంగణంలో విద్యుత్ కాంతులతో సుందరణంగా అలంకరించారు. తొలుత బాబావారి గంధం ఊరేగింపు ఫకీర్ మేళాలతో వన్‌టౌన్‌లోని పలు ప్రాంతాల్లో ఊరేగింపు అనంతరం రాత్రి దర్గా ప్రాంణాన్నికి చేరుకుంది. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. భక్తులు తరలివచ్చి బాబావారి ఆశీస్సులు పొందారు. వివిధ రాష్ట్రాల నుండి మతగురువులు హాజరైయ్యారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్గా ముజవర్లు ఏర్పాట్లు చేశారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్షలు

### సీపీఐ నేతల సంఘీభావం

**విశాలాంధ్ర-గంపలగూడెం :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన అక్రమ కేసులు బనాయించి అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తోటమూలల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం టీడీపీ శ్రేణులు నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరాన్ని సీపీఐ తిరువూరు నియోజకవర్గ నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్. నాగుల్ మేరా మాట్లాడుతూ టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడన్నారు. ఆయనపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేస్తే బెదిరేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, మండల సహాయ కార్యదర్శి గౌర్రాజు రామకృష్ణ, మండల కమిటీ సభ్యుడు బట్టగాని పూర్ణయ్య, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు రేగళ్ల .వీరారెడ్డి, టీడీపీ నాయకులు దిరిశాల. వెంకట కృష్ణారావు, కాజా. రవి కుమార్, కొత్త. రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### కక్షసాధింపులే లక్ష్యంగా ప్రభుత్వం పాలన

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా కక్ష సాధింపులే లక్ష్యంగా పాలన సాగిస్తోందని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆపార్టీ శ్రేణులు తిరువూరులో చేపట్టిన నిరహారదీక్షలకు ఆయన హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్ష సాధింపులు మినహా, అభివృద్ధి నామమాత్రంగా కూడా చేయలేదన్నారు. బోసుబొమ్మ సెంటర్‌లో చేపట్టిన ఈ దీక్షా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్, తాళ్లూరి రామారావు, టీడీపీ నాయకులు పాల్గొనగా, సంఘీభావం ప్రకటించినవారిలో తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### విస్సన్నపేటలో నిరసన దీక్షలు

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** టీడీపీ నేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ విస్సన్నపేటలో పలువురు టీడీపీ నాయకులు ఆదివారం నిరాహారదీక్ష చేపట్టారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నెక్కళపు శ్రీనివాసరావు, రాయల సుబ్బారావు, మండల నాయ కులు మట్టా వేణుగోపాలరావు, ఆకుల రాధాకృష్ణ, తుమ్మలపల్లి అనిల్‌కుమార్, నాదెళ్ల నాగమణి, సాంబారు నాగలక్ష్మి, రాయల సురేష్, ఎ.వీరయ్యచౌదరి తదితర నేతలు దీక్షా కార్యక్రమం చేపట్టారు. దీక్షా కార్యక్రమాన్ని ఎస్‌ఐ శ్రీనివాసరావు, తన సిబ్బందితో పలుమార్లు పర్యవేక్షించటం విశేషం.

### టీడీపీ నేతల నిరసన

**విశాలాంధ్ర-ఎ కొండూరు :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గద్ది కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్సీ ఛైర్మన్ అలవాల రమేశ్‌రెడ్డి అన్నారు. ఎ కొండూరు సెంటర్‌లో ఆదివారం బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపాట్టారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ నాయకులు ప్రజల హక్కులను కాలరాసే విధంగ సైకో జగన్ పాలన నడిపిస్తున్నారని, వారు వైసీపీ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, మోర్ల తిరుపతిరావు, బెజవాడ శంకర్, భీమానాయక్, పీక్ల నాయక్, పిన్నమనేని శ్రీనివాసరావు, దాడి రామారావు, నాగ్ ముదిరాజ్ యలినేని చంద్రశేఖర్, షేక్ ఖాదర్ బాబా తదితర టిడిపి శ్రేణులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది

**విశాలాంధ్ర-నందిగామ:** టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబా బునాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు రెండో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ సామూహిక నిరాహార దీక్ష స్థానిక పార్టీ కార్యాలయంలోనే ఆదివారం దేశం శ్రేణులతో ప్లేకార్డులతో నల్లబ్యాడ్జీలు ధరించి దీక్ష చేపట్టారు.

# భక్తి ఉత్కృష్టతను చాటిన హరికథా గానం

**విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ :** హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసవర్యుల 159 వ జయంత్యుత్సవములలో హరికథా గానములు భక్తి నిస్వార్థముగా, నిష్కల్మషముగా, నిష్కామముగా ఉండాలని భక్తి ఉత్కృష్టతను చాటుతూ జరిగాయి. శ్రీవారి శిష్య ప్రశిష్య వర్గం, అన్నమయ్య పరివారం(హైదరాబాదు), ప్లాంజెరీ శంకరనారాయణ లు సంయుక్తంగా సత్యనారాయణపురం సీతారామ కళ్యాణ మంటపంలో ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రెండవ రోజు ఆదివారం ఉదయం పాల రామాంజనేయులు భాగవతార్ భక్త మార్కండేయ హరికథా గానం తో ప్రారంభమై వరుసగా జంధ్యాల కృష్ణకుమారి భాగవతారిణిచే అన్నమయ్య చరిత్ర, రాయప్రోలు సుబ్రహ్మణ్యం భాగవతార్ చే భక్త రామదాసు, నాయిని లక్ష్మీకుమారి భాగవతారిణి చే భక్త కుచేల, ఎం.వి సింహాచలశాస్త్రి భాగవతార్ చే భక్త త్యాగరాజు హరికథా గానాలు పురాణేతిహాసాలలోని మంచి చెడుల విశ్లేషణలను వివరిస్తూ మానవుడు ధర్మానుష్టాన పరులై ఎలా జీవించాలో తెలుపుతూ జరిగాయి. హరికథకులను బుర్రా పద్మనాభ శర్మ భాగవతులు, ప్లాంజరి శంకరనారాయణ లు దాస ప్రసాదాన్ని అందించి గౌరవించారు.

## విశ్వనాథ సత్యనారాయణ జయంతి

**విశాలాంధ్ర-గంపలగూడెం :** పెనుగొలనులో ఆదివారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి విశ్వనాథ సత్యనారాయణ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 25 పైగా కావ్యాలు, 6 శతకాలు,13 గేయ కావ్యాలు, 15 నాటకాలు, 58 నవలలు, 10 సంస్కృత నాటకాలు, 10 విమర్శన గ్రంథాలు, మరెన్నో వ్యాసాలు, ఉపన్యాసాలు, వందల్లో రచనలు చేసి, విశ్వనాథ కవి సామ్రాట్, కళా ప్రపూర్ణ, కేంద్ర సాహిత్య అకాడమీ, పద్మభూషణ్ మొదలైన పురస్కారాలు పొందారని సాయిబాబా సేవా కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** సమాజంలో, కుటుంబంలో, ఆర్థికంగా, అనారోగ్యంతో ఎదురయ్యే అనేక సమస్యలు కారణంగా ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి 7 లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వాటిని నివారించడంలో కుటుంబం, సమాజంతోపాటు మానసిక వైద్యుల, సైకాలజిస్టు, సోషల్ వర్కర్ల పాత్ర ఎంతైనా అవసరమని మానసిక వైద్యులు, మానస సైకియాట్రిక్ నర్సింగ్ హెూమ్ అధినేత డా.అయోధ్య ఆర్.కె. తెలిపారు. ఆత్మహత్యల నిరోధక దినోత్సవం (వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే) సందర్భముగా ఆదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆత్మహత్యలకు పాల్పడేవారి సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. ఆత్మహత్యలకు పాల్పడేవారి సంఖ్యలో స్త్రీలకంటే పురుషుల్లో మూడు రెట్లు ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు.స్త్రీలు చాలా వరకు ప్రయత్నాలతోనే ఆగిపోతున్నారని, పురుషులు మాత్రం ప్రాణాలు తీసుకుంటున్నారని వివరించారు. ఆత్మహత్యలకు పాల్పడేవారిలో రైతులు మరియు టీనేజర్స్, వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు. ఆత్మహత్యలకు కారణాలు అన్వేషించి, నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందన్నారు. అలాగే సూసైడ్ డేంజర్ సిగ్నల్స్ గమనిస్తే కౌన్సిలింగ్, మందులు ద్వారా వ్యక్తి ఆలోచనలో మార్పు తేవచ్చన్నారు.ఆత్మహత్యలకు కారణాలు:- జీవితంలో సమస్యలు, ఒడిదుడుకులు తట్టుకోలేని మనస్తత్వం, కుటుంబ కలహాలు, ఇంతకుముందు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలున్నా, ప్రయత్నించి ఉన్నా, ఆత్మ నూన్యతాభావంతో, ఒంటరిగా వున్నా ఆత్మహత్యకు ప్రేరణ కలిగిస్తాయి. గతాన్ని తలచుకుని విపరీతంగా మద్యం సేవించడం, డ్రగ్స్ (మత్తుపదార్థాలు) కు అలవాటుపడటం, ఆప్తుల్ని కోల్పోవడం వల్ల.తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, అప్పులు, దీర్ఘకాలిక వ్యాధులు, తీవ్రతరమైన క్యాన్సర్, ఎయిడ్స్ వంటి జబ్బులు, సినిమా, టి.వి.ల ప్రభావం, ప్రేమించి విఫలమైనా, భార్యాభర్తల మధ్య కలహాలు, వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, చదువులో వెనుకబాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మందలించారనే భావన, ఇష్టం లేకపోయినా ఒత్తిడులు, రకరకాల మానసిక ప్రలోభాలు.భరించలేని బాధను ఇంకొకరితో పంచుకోలేకపోవడం, ఒంటరితనం జీవితాన్ని ముగించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె మానస పాల్గొన్నారు

### జీవితం విలువైనది

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** మానవ జీవితం చాలా విలువైనదని, ఏ సమస్యకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.కే.అయోధ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హజరైన డాక్టర్ ఆర్.కే.అయోధ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాపితంగా ఇటీవల మానసిక ఒత్తిడులు అధికమయ్యాయన్నారు. ప్రతి గంటకు పదులు సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తాము పనికిరాము అనే భావనతో ఉన్నవారు, నిరాశవాదం, నాకు ఎవరూ సాయం చేయరూ...? అనే భావనలతో ఉన్నవారు ఆ ఒత్తిడిని ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నా రని చెప్పారు. ప్రతి ఏడాది దేశంలో లక్షన్నర మంది ఆత్మహత్యలకు గురై అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకోవటానికి కూడా ధైర్యం కావాలన్నారు. ఆధైర్యాన్ని సమస్యలను ఎదుర్కోవటానికి ఉపయోగించి ఆశతో ముందడుగు వేస్తే మంచి విజయాలు సొంతమవుతాయన్నారు. మానసిక సమస్యలు, కారణాలు, ఆత్మహత్యలు తదితర సమస్యలకు సంబంధించి వైద్య పరిభాషలో పలు శాస్త్రీయ పేర్లు ఉన్నప్పటికీ యువత ఎక్కువగా ఈ సమస్యలకు గురవుతున్న విషయాలను సర్వేలు తెలియజేస్తున్నాయన్నారు. డిజిటల్ ఎడక్షన్ సమస్యలు ఇటీవల అధికమయ్యాయన్నారు.

ఎంతో కోల్పోయామనే భావనను చుట్టుపక్కల వ్యక్తుల వద్ద వ్యక్తం చేయటం జరుగుతుందన్నారు. అటువంటి వ్యక్తులు తారసపడినప్పుడు ఆరికి ఆత్మస్థైర్యాన్ని కలిగించే విధంగా వ్యవహరించాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ యువత ఈ విధమైన చర్యల ద్వారా వారు తమ వ్యక్తిగత జీవితాన్ని బలి చేసుకోవటమే కాకుండా కుటుంబానికి తీరని వ్యధను మిగుల్చుతున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ టీ భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు వీ శేషగిరిరావు, ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్‌లు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అంబరం క్రింద సంబరం - ఈతాభ్యాసంతో మమేకం



**విశాలాంధ్ర-విజయవాడ :** ప్రకృతికి దూరం జరగటం వల్ల భావితరాల్లో భౌతిక, మానసిక ఆరోగ్య సమస్యల వెల్లువ రాబోతోందని ప్రముఖ పర్యావరణవేత్త అవార వ్యవస్థాపకులు, ప్రొఫెసర్ అజయ్ కాట్రగడ్డ ఆందోళన వ్యక్తం చేసారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ సంస్థ అవార ఆదివారం వేకువనే కృష్ణానది తీరాన, వారధి దిగువన నిర్వహించిన ప్రకృతి అవగాహన శిబిరం సందర్భంగా మీడియాతో ఈ వ్యాఖ్యలు చేశారు. వారి పిల్లలతో పాల్గొన్న పలువురు తల్లిదండ్రులు కూడ ఇవే తొలిసూచికలు కొన్ని తమ పిల్లలలో అగుపడుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి ఆదివారం నిత్యం 6గంటలకు ఆరంభమయ్యే ఈ ప్రకృతిలో పిల్లల కార్యక్రమంలో నమోదు చేసికొనుటకు సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

### బ్రాహ్మణులకు రుణమేళా...

**విశాలాంధ్ర-విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు రుణ మేళా నిర్వహించారు. విజయవాడ సత్యనారాయణపురంలోని గాయత్రీ కన్వెన్షన్ హాలు ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మన్ మల్లాది విష్ణు మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్లో గత నాలుగు సంవత్సరాలలో మహిళలకు అరుంధతీ పథకం కింద రూ.8 కోట్లు, పురుషులకు వశిష్ఠ పథకం కింద రూ.5.50 కోట్లు పురోహితులకు పురోహిత మిత్ర పథకం కింద రూ.2.85 కోట్లు, బ్రాహ్మణ పారిశ్రామిక వేత్తలకు బిజినెస్ లోన్ పథకం కింద రూ.2.9 కోట్లు, మరియు మిగిలిన లోన్లతో కలిపి మొత్తము రూ.26 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రుణాలు మంజూరైన 60 మంది సభ్యులకు ఈ సందర్భంగా రూ.1.10 కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ జి.నాగసాయి, 33వ డివిజన్ కార్పొరేటర్ వీఎన్ డీఎస్ఎస్.మూర్తి (శర్వాణి మూర్తి), బ్రాంచ్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది విజయవాడలోని బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I,Kotamarthy Kamakshi Sri Sravya D.No. 76-8/4-9, Popurivari street, Bhavanipuram,Vijayawada. Andhra Pradesh, India - 520012. have changed my name from Kotamarthy Kamakshi Sri Sravya ( Old name) to KOLACHANA KAMAKSHI SRI SRAVYA ( New name). Hence forth I will be known as KOLACHANA KAMAKSHI SRI SRAVYA